# ఒకే జాతి

రిక్షా దిగిన వెంకట్రామయ్య రెండ్రూపాయల కాయితం తీసి రిక్షావానికి యివ్వబోయాడు.

"చిల్లరలేదు బాబూ" చెమట తుడుచుకుంటూ చెప్పాడు రిక్షాతను.

"మరెట్లాగయ్యా, నాదగ్గరా చిల్లర లేదే" అసహనంగావున్నై వెంకట్రామయ్య మాటలు.

"అదిగో... ఆ కిళ్ళీకొట్లో అడగండి" సలహా ఇచ్చాడు రిక్షావాలా.

"పావలాకూడా లేదుటయ్యా" విసుగ్గా కిళ్ళీకొట్టు వైపుకు నడిచాడు వెంకట్రామయ్య.

"ఇదే బోణి బాబూ" గొణిగాడు రిక్షావాలా.

రిక్షాఅతను రెండున్నర అడిగాడు. వెంకట్రామయ్య రూపాయి న్నర ఇస్తానన్నాడు. చివరికి ఇద్దరూ రూపాయిముప్పావలాకు ఒప్పుకున్నారు.

"బాబూ! చిల్లర వుంటే ఇస్తావూ" రెండ్రూపాయల కాయితం చూపుతూ కిళ్ళీకొట్టు కుర్రవాడ్ని అడిగాడు వెంకట్రామయ్య.

న్నాడు. కూతురి పెళ్లి కావడమే ముఖ్యంగా పెట్టుకున్న వెంకట్రామయ్య తనఅభిప్రాయాన్ని మార్చుకోక తప్పలేదు. అందుకే కూతురు కూడా తన నిర్ణయాన్ని మార్చుకుంటుందేమోనని అడిగాడుఆమెను.

వసంత ఎదురు చూస్తున్న రవి రావటం, తొలి చూపులోనే ఒకర్ని ఒకరు ఆకర్షించుకోవటం ఫలితంగా వసంత రవి భార్య కావటం జరిగినై.

కట్నం లేకుండా కూతుర్ని ఓ ఇంజనీరుకు ఇచ్చి పెళ్ళి చేసినందుకు వెంకట్రామయ్య పరమ సంతోషపడి పోయాడు. ఆ సంతోషంతో పాటు ఇంచుక గర్వంకూడా కలక్కపోలేదు.

ఆమె కోరుకున్న వ్యక్తి తనకు కావాలనుకోవడం. అతన్నే భర్తగా పొందటం వరంగా భావించింది వసంత.

కూతురు మనసైన వాడిని మనువాడినందుకు వసంత తల్లి ఆనందానికి అవధుల్లేవు.

ఒక ఇంజనీరు కానీ కట్నం లేకుండా పెళ్లి చేసుకోవటం ఎంతో విశేషంగా చెప్పుకుని చాలామంది కొనియాడారు రవిని.

వసంత భర్తతో కాపురానికి వెళ్ళింది.

భార్య వచ్చిన మూడో రోజునే డిగ్రీ పుస్తకాలు తెచ్చి చేతికిచ్చాడు రవి.

పాకెట్ అందుకున్న వసంత అర్థంకానట్లు చూసింది రవిని.

"అలా చూస్తున్నావేమిటోయ్. డిగ్రీ పుస్తకాలు. నువ్వు రేపు మార్చికి ఫస్టియర్ పరీక్షలు వ్రాయాలి" అన్నాడు రవి.

"నాకు చదవాలని లేదండీ....అయినా నాతో మాట మాత్రం అనలేదే" అన్నది వసంత.

